## ఇళ్ళ గణన పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్



**అల్లూరు, మే 14 ప్రభాతవార్త :** అల్లూరులో ఇళ్ళగణన కార్యక్రమాన్ని గురువారం జిల్లా సెన్సెస్ కోఆర్డినేటర్ రాజమోహన్‌రెడ్డి పరిశీలించారు. ముందుగా అల్లూరు అర్బన్‌లోని వేణుగోపాల్ స్వామి గుడివీధి, రామాపురం అరుంధతి వాడ ఏరియాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న జిల్లా గణన ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రతి ఒక్క ఎన్యుమరేటర్ ప్రతిరోజు ఖచ్చితంగా 25ఇళ్ళు గణన చేయాలని తెలిపారు. తదుపరి నగర పంచాయితీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలు నగర పంచాయితీ అడిషనల్ చార్జ్ ఆఫీసర్ వరప్రసాద్, సూపర్‌వైజర్లు జ్యోతి ప్రసాద్, రేవంత్, ఎన్యుమరేటర్లు సమీర్, రాజేష్, వీరేంద్రలు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షలను రద్దు చేస్తే పేద విద్యార్థులకు మేలు

## విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సి.శారద



**కావలి, మే 14 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్, వైద్య కోర్సులకు ప్రవేశ పరీక్షను రద్దుచేస్తే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని కావలి విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు, సామాజిక కార్యకర్త సి.శారద గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యావిధానం ప్రకారం గత కొన్ని దశాబ్దాలుగా వైద్య, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం పొందడానికి కామన్ ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహిస్తుండడం తెలిసిన విషయమే. ఈ కోర్సుల కోసం ప్రైవేటు కార్పోరేట్ సంస్థలు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఇలాంటి అధిక ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులు తమ లక్ష్యం చేరుకోలేక సతమతమవుతున్నారని పేర్కొన్నారు. నీట్ పరీక్ష కోసం ఎంతో డబ్బు, కాలాన్ని ఖర్చు చేసినా పేపర్లు లీక్ అవుతూ వారి పెట్టిన డబ్బు, కాలం వృదా అవుతుందన్నారు. ఇంటర్‌మీడియట్‌లో మార్కుల ఆధారంగా నేరుగా ఇలాంటి నీట్, ఇంజనీరింగ్ ప్రవేశాలు కల్పిస్తే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. వైద్యసాంకేతిక విద్యాకోర్సుల్లో ఇంటర్‌మీడియట్ పరీక్షల మార్కులనే పరిగణలోకి తీసుకుని ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించడం అన్ని వర్గాలకు శ్రేయస్కరం అన్నారు.

## ముదివర్తిపాలెంలో ఘనంగా గ్రామసభ

- భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యం



**ఇందుకూరుపేట, మే 14, ప్రభాతవార్త :** మండలంలోని ముదివర్తిపాలెం గ్రామ సచివాలయ ప్రాంగణంలో గురువారం నాడు భారీ స్థాయిలో గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తహసీల్దార్ మురళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వే ప్రక్రియలో పాస్ బుక్కులలో తలెత్తిన లోపాలను, పొరపాట్లను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని తెలిపారు. సర్వే రికార్డులలో ఉన్న అసంబద్దతలను సరిదిద్ది, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో భూములకు సంబంధించి ఎలాంటి సరిహద్దు తగాదాలు ఉన్నా, రికార్డుల నమోదులో పొరపాట్లు ఉన్నా తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తాము క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సభలో అధికారుల బృందం గ్రామస్తుల నుంచి వినతులను స్వీకరించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రబాబు, సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఆర్ఐ శ్రీకాంత్, మండల సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి భూ రికార్డుల పరిశీలన చేపట్టారు. సీడీపీవో లక్ష్మీదేవి అంగన్‌వాడీ, మహిళా సంక్షేమ అంశాలపై మాట్లాడారు. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు శాంతి భద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు, ఇతర స్థానిక నేతలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండుసార్లు హాజరు ఉండాల్సిందే

## ఉపాధి పనుల్లో అక్రమాలకు ఆరికట్టేందుకు చర్యలు

**కోట,మే 14 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకంలో అక్రమాలను ఆరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. వేతనదారుల హాజరు నమోదులో కొత్త మార్గ దర్శకాలు ప్రకటిచింది. ఆ ప్రకారం వేతనదారుల పని ప్రదేశానికి వచ్చినప్పుడు,వెళ్లేటప్పుడు కచ్చితంగా ఫోటోలు తీయాలి. ఉదయం 6నుంచి 7గంటల మధ్య ఈకైవైసీ నమోదు చేయించాలి. నాలుగు గంటల తర్వాత పని ముగించాక శ్రమ శక్తి సంఘం సభ్యుల బృంద చిత్రం ఉండాలి. అవి రెండు ఆన్‌లైన్‌లో పొందుపరిస్తేనే హాజరు నమోదై వేతనం మంజారు అ వుతుంది. అసలు ఎందుకిలా : క్షేత్ర స్ధాయిలో కొందరు పని చేయకుండా హాజరు వేసుకుని చెట్ల కింద సేద తీరుతున్నారని వేతనదారుల వచ్చినా రాకపోయినా హజరు నమోదు చేస్తున్నారని ఫిర్యాదులున్నాయి.వాటికి అడ్డుకట్ట వేసేందుకు అధికారులు వేతనం మంజారుకు కొత్త స్టాఫ్‌వేర్ రూపొందించి అమలు చేస్తున్నారు.ఎంపిడివోలు, ఏపీవోలు ఎఫ్‌ఏలు మేట్లు రెండు సార్లు హజరు నమోదు ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యేవేక్షించాలి.

## సిద్ధవరంలో రెండు గడ్డివాము దగ్ధం

**కోట,మే 14 ప్రభాతవార్త :** కోట మండలం సిద్దవరం గ్రామంలోని గురువారం తిరుపాలయ్య చెందిన గడ్డివాములు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. ఆమేరకు కోట నుంచి అగ్నిమాపక సిబ్బంది వేళ్లి మంటలను ఆర్పిన ప్రయోజనం లేకుండా పోయింది.గడ్డివాములు పూర్తిగా కాలిపోయినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారని సిబ్బంది చెప్పారు. సూమారు 25 వేల మేర నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు.

## ముదివర్తిపాలెంలో ఘనంగా గ్రామసభ

- భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యం



**ఇందుకూరుపేట, మే 14, ప్రభాతవార్త :** మండలంలోని ముదివర్తిపాలెం గ్రామ సచివాలయ ప్రాంగణంలో గురువారం నాడు భారీ స్థాయిలో గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తహసీల్దార్ మురళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వే ప్రక్రియలో పాస్ బుక్కులలో తలెత్తిన లోపాలను, పొరపాట్లను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని తెలిపారు. సర్వే రికార్డులలో ఉన్న అసంబద్దతలను సరిదిద్ది, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో భూములకు సంబంధించి ఎలాంటి సరిహద్దు తగాదాలు ఉన్నా, రికార్డుల నమోదులో పొరపాట్లు ఉన్నా తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తాము క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సభలో అధికారుల బృందం గ్రామస్తుల నుంచి వినతులను స్వీకరించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రబాబు, సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఆర్ఐ శ్రీకాంత్, మండల సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి భూ రికార్డుల పరిశీలన చేపట్టారు. సీడీపీవో లక్ష్మీదేవి అంగన్‌వాడీ, మహిళా సంక్షేమ అంశాలపై మాట్లాడారు. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు శాంతి భద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు, ఇతర స్థానిక నేతలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొమ్మరపూడి పేదలకు భూములు దక్కే వరకు పోరాటం సాగిస్తాం



**నెల్లూరు అగ్రికల్చర్, మే 14, ప్రభాతవార్త :** కొమ్మరపూడి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు భూములు దక్కే వరకు తమ పార్టీ పేదల పక్షాన నిలిచి పోరాడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆరిగెల సాయి స్పష్టం చేశారు. గురువారం ఆయన రూరల్ మండల నేతలతో కలిసి, పేద ప్రజలు చెట్టూ పుట్టా తొలగిస్తున్న కొమ్మరపూడి తిప్ప ప్రాంతాన్ని సందర్శించారు. కంప చెట్లు తొలగిస్తున్న పేద ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. కొమ్మరపూడి పేదలకు భూములు దక్కే వరకు పోరాటం సాగిస్తామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు అమలుకాని హామీలిస్తుందని, అలాంటి వాటిని నమ్మవద్దని, వారిచ్చే తాయిలాలకు లొంగకుండా తమ వెంట నడవాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం పేదలకు భూములు పంచకపోతే పోరాటం ద్వారానే సాధించుకుంటామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వచ్చినా ఎవరొచ్చినా ఈ పోరాటం ఆగదని హామీ ఇచ్చారు. పేద ప్రజలు కూడా పార్టీ ద్వారా లబ్ది పొంది సీపీఐని విస్మరించవద్దని హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లో భూములు సాధించి పెడతామని పేర్కొన్నారు. దీంతో నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలంతా హర్షం వ్యక్తం చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు పములజుల దశరథ రామయ్య ఆదేశాల మేరకు మరో రెండు రోజుల్లో గ్రామంలో సమావేశం నిర్వహించి పోరాటం ఉధృతం చేస్తామని వివరించారు. పేద ప్రజలను విస్మరించి ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ము కాయడం సరైన చర్య కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కొప్పోలు చిన్న అంకయ్య, మండల పార్టీ కార్యకర్తలు, కొమ్మరపూడి తిప్ప భూముల సాధన కమిటీ అధ్యక్షుడు ఉప్పునూతల జనార్ధన్, కమిటీ నేతలు చంద్రగిరి చిన్నయ్య, ఎస్‌కే ఖాజా మస్తాన్, పెట్లూరు శ్రీనివాసులు, ముత్తంగి విష్ణు, కొర్రా రఫీ, యానాది సంఘం నాయకులు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆఫీసును మాత్రమే తొలగించడం వెనుక ఆంతర్యం ఏమిటీ..?

- నగరంలో ఇంకెక్కడా ఆక్రమణలు లేవా..?
- ఇది మంత్రి నారాయణకు తెలియకుండా జరిగిందా - బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి



**నెల్లూరు అగ్రికల్చర్, మే 14, ప్రభాతవార్త :** నెల్లూరులోని కిసాన్ నగర్‌లో బీజేపీ కార్యాలయం పీడబ్ల్యూడీ కెనాల్ మీద ఉందని దాన్ని నగర పాలక సంస్థ కమీషనర్ తొలగించడాన్ని తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కిసాన్ నగర్‌లో పీడబ్ల్యూడీ కెనాల్ మీద ఒక్క బీజేపీ ఆఫీసు మాత్రమే ఉందా సమాధానం చెప్పాలన్నారు. నెల్లూరు నగరంలో అనేక మంది ఆక్రమించి పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారని వాటన్నింటి జోలికి పోకుండా ఒక్క బీజేపీ కార్యాలయం మాత్రమే అర్ధరాత్రి ఎవరికి తెలియకుండా తొలగించడం కరెక్ట్ కాదని తెలిపారు. మీరంతా నిజాయితీగా పని చేస్తుంటే పీడబ్ల్యూడీ కెనాల్ మీద ఉన్న అన్ని నిర్మాణాలను తొలగించాలని పరోక్షంగా తెలుగుదేశం నేతలను ఉద్దేశించి డిమాండ్ చేశారు. ఎవరో ఓ వ్యక్తి వినతిపత్రం అందజేసినంత మాత్రాన పార్టీ కార్యాలయాన్ని తొలగిస్తారా అనిమంత్రి నారాయణను ఉద్దేశించి పరోక్షంగా ప్రశ్నించారు. అలాగైతే నగరంలో ఉండే ఆక్రమణల అన్నింటి పైన చర్యలు తీసుకుంటారా తెలియజేయాలన్నారు. తమ పార్టీకి చెందిన బీజేపీ కార్యాలయం 35 సంవత్సరాలుగా నడుస్తుందని అదే ఏరియాలో ఉన్న ఆక్రమణలు మీకు కనబడలేదా అని ప్రశ్నించారు. అనంతరం ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డీఎస్ పరశురాం మాట్లాడుతూ కమీషనర్‌ని పార్టీ నాయకులు ఎప్పుడూ కులం పేరుతో దూషించలేదని అలా దూషించే సంస్కృతి మా పార్టీకి లేదని స్పష్టం చేశారు. ఆయనే కులాన్ని చెప్పుకొని పై అధికారుల మెప్పు పొందే దాని కోసం ఇలా చేస్తున్నారా ఈ విధమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారా తెలియజేయాలన్నారు. తదుపరి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ పార్టీ కార్యాలయాన్ని తొలగించడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో యాకశిరి ఫణిరాజు, మండ్ల ఈశ్వరయ్య, ఎర్రబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, పీర్ సాహెబ్, నారాయణరెడ్డి, మన్నేటి శ్రీనివాసులు, మీడియా ఇన్‌ఛార్జి చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొలగిన అడ్డంకులు, ఎంఐజీ లేఔట్ లబ్దిదారులు హర్షం



**నెల్లూరు, మే 14, ప్రభాతవార్త - వైద్యం :** కావలి జమ్మలపాలెంలో నుడా ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాటు చేశారు. అందులోని ప్లాట్స్ కోసం గతంలో లాటరీ తియ్యగా సుమారు 20 మందికి సాంకేతిక కారణాలు చేత అగ్రిమెంట్ కాలేదు. పెండింగ్లో ఉన్న ఈ సమస్యపై ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు దృష్టి సారించారు. పలు దఫాలు అధికారులతో మాట్లాడారు. సమస్యను గుర్తించి లబ్దిదారులకు న్యాయం చేయాలని అగ్రిమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో అధికారులు సాంకేతిక సమస్యను పరిష్కరించడంలో ఇవాళ లబ్దిదారులకు అగ్రిమెంట్ పక్రియ పూర్తయింది. దీనిపై లబ్దిదారులు నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యను ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించారని, తమ సమస్యను పరిష్కరించారని లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎంఐజీ లేఔట్‌లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఇందులో ప్లాట్స్ కొనుగోలు చేసి వారికి భవిష్యత్తులో ఇళ్లుకట్టుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి తెలిపారు.

## సామాన్య ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ.. ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం



**ఉదయగిరి, మే 14, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ఇటీవల జరిగిన కిసాన్ నగర్ కార్యాలయం ఉదాంతం ద్వారా భారతీయ జనతా పార్టీకి ప్రజల్లో విపరీతమైన ఆదరణతో పాటు నమ్మకం పెరుగుతోందని జిల్లా ఆర్టీఐ కన్వీనర్ ముడమల రమేష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయంగా అధికార పార్టీలకు లేదా ప్రతిపక్ష పార్టీలకు అనుబంధంగా ఉండే వారు సాధారణంగా తమ అవసరాల కోసం పార్టీలను ఆశ్రయిస్తుంటారని కానీ ప్రభుత్వంతో ఎటువంటి లాభాపేక్ష లేకుండా సంపాదనపై ఆశ లేకుండా, కేవలం దేశం సమాజం- ప్రజల కోసం పని చేయాలనే ఆలోచనతో ఉండే సాధారణ ప్రజలు ఎక్కువగా భారతీయ జనతా పార్టీతో కలుస్తున్నారని పేర్కొన్నారు. ఒక కార్యాలయం కోసం ఇంత గట్టిగా పార్టీ క్యాడర్‌తో పాటు ప్రజలు నిలబడటం అనేది సాధారణ విషయం కాదని ఇది ప్రజల్లో బీజేపీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. సామాన్య ప్రజల సమస్యల కోసం ఎప్పుడైనా ముందుండే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో చాలా మంది రాజకీయ బానిసత్వం నుండి బయటపడలేక భయభ్రాంతులతో జీవిస్తున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులు కూడా స్వేచ్ఛగా వినియోగించుకోలేని పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. అనేక ప్రాంతాల్లో రాజకీయ నాయకుల కనుసన్నల్లో ఉండాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రజలకు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉండాలని భయం లేకుండా తమ అభిప్రాయాలు వ్యక్తపరిచే వాతావరణం ఉండాలని ఆయన పేర్కొన్నారు. నిన్న జరిగిన కిసాన్ నగర్ కార్యక్రమంతో నెల్లూరు జిల్లా మాత్రమే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా కూడా పార్టీకి కొత్త ఊపు వచ్చిందని రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లి, సామాన్య జనాల గొంతుకగా నిలబడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సాయినాథుని ఆలయంలో భక్తిశ్రద్ధలతో అన్నదానం



**విడవలూరు, మే 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ సాయినాధుని ఆల యంలో గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, హోమ కార్యక్రమాలను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని తీంర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా పులి సురేష్ -రాధ దంపతులు వ్యవహరించగా , ఆలయ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

**బిట్రగుంట మే 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులో ప్రభుత్వ స్థలాలు ఉండి కూడా ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో ప్రభుత్వ భవనాల కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అరకొర సౌకర్యాలతో ఈ భవనాలు ఉండడంతో కార్యాలయాలకు వెళ్లేవారు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా సోమశిల సబ్ డివిజనల్ కార్యాలయము, ఇరిగేషన్ కార్యాలయము, బిట్రగుంట సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయము ఇవన్నీ నేటికీ కూడా అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. వాణిజ్య బ్యాంకులైన యూనియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ వంటి వాణిజ్య సదుపాయాలు కలిగిన కార్యాలయాలు కూడా అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. నెలకు వేలకు వేల రూపాయలు అద్దెల కింద వసూలు చేసి చెల్లిస్తున్నారు. అదే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్థలాల్లో వీటిని నిర్మిస్తే అద్దె ఆదాతో పాటు, ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కూడా ఈ భవనాల్లోనే కల్పించవచ్చు. ఈ దశగా ఆయా శాఖ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు, వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉత్తేజకరంగ వేసవి విజ్ఞాన శిబిరం



**జలదంకి,మే14,ప్రభాతవార్తః** స్థానిక గ్రందాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిభిరం పిల్లలకు ఎంతో ఉత్తేజకరంగ సాగుతుంది.గన నెల 28నుంచి సాగుతున్న ఈశిభిరంలో పిల్లలకు పుస్తక పఠనం,కథలు చెప్పించడం,చదివించడం,చిత్రలేఖనం,పుస్తక సమీక్ష,పేపర్ ఆర్ట్,స్పోకన్ ఇంగ్లీషు,సులభ గణితం,చదరంగ వంటివాటిలో తర్ఫీదిస్తున్నారు బండాగారి ఎం విజయలక్ష్మి.చదువరులు చాలా ఆశక్తి కనపరుస్తు శిభిరాన్ని విజయవంతం చేస్తున్నారు.రోజు,రోజుకు హాజరవుతున్న పిల్లల సంఖ్య గణనీయంగ పెరుగుతుండడం అందరిలో ఆనందం నింపుతుంది.తమ పిల్లలు వేసవి సెలవులలో ఇతర వ్యాపకాలవైపు మరలకుండ చదువులు,ఆటపాటలవైపు మరల్చడం తమకు ఎంతగానో సంతోషకరమని తల్లి,తండ్రులు అంటున్నారు.

## పేదలకు సంజీవనిలా ముఖ్యమంత్రి సహాయనిధి



**నెల్లూరు,మే14,ప్రభాతవార్త-వైద్యం:** సర్వేపల్లిలో మరో 33 మందికి రూ.18.39 లక్షల ఆర్థిక సాయం నెల్లూరు వేదాయపాళెం కార్యాల యంలో బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు 793 మందికి రూ.7.40 కోట్ల సాయం

## హనుమాన్‌జయంతి వేడుకలు



**అల్లూరు, మే 14 ప్రభాతవార్త :** అల్లూరుపేట మారుతి ఆశ్రమంలో వెలసియున్న శ్రీ ప్రసన్న సుందర అంజనేయస్వామి ఆలయంలో హనుమాన్‌జయంతి వేడుకల్లో చివరి రోజున ఉదయం వేళ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం విశేష పూల అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మద్యాహ్నం వేళ ఆలయం వద్ద ఏర్పాటు చసిన అన్న ప్రసాద కార్యక్రమానికి ఉభయకర్తలుగా కర్నూల్ వాస్తవ్యులు బండి శ్రీనివాసులురెడ్డి విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. రాత్రివేళ అంజనేయస్వామి వారి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఆలయ ప్రధాన అర్చకులు కిదాంబి సంపత్ స్వామి శిష్య బృందం హనుమ జయంతి వేడుకలు శాస్త్రోహంగా నిర్వహించారు.

## రాజుపాళెంలో శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట



**మర్రిపాడు,మే14,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని రాజుపాళెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వివిధ రకాల హోమాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామానికి చెందిన వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు, బంధుమిత్రులు, పరిసర గ్రామాల ప్రజలు తరలి రావడంతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## షార్ట్ సర్క్యూట్‌తో డయాలసిస్ యంత్రాలు దగ్ధం

- వింజమూరులో రోగుల విలవిల





**వింజమూరు, మే 14, ప్రభాతవార్త :** వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)లో ఘోర ప్రమాదం తప్పింది. బుధవారం సాయంత్రం చోటు చేసుకున్న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా డయాలసిస్ కేంద్రంలోని 3 కీలకమైన యంత్రాలు పూర్తిగా కాలిపోయాయి. దీంతో రోగులకు అందించే అత్యవసర చికిత్స ఒక్క సారిగా నిలిచిపోయింది.అదే సమయంలో ఫార్మసిస్ట్ గదిలోని ట్యూబ్ లైట్ వైర్లు కూడా కాలిపోవడంతో ఆసుపత్రి సిబ్బంది, రోగులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ఆసుపత్రి మేనేజర్, టెక్నీషియన్లు ఫార్మాసిస్ట్ విభాగంలోతాత్కాలికంగా వైరింగ్ కనెక్షన్లు ఇచ్చి ల్యాబ్ సౌకర్యాన్ని పునరుద్దరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం కేవలం 25 కేవీ మాత్రమేనని తెలిపారు. దీనికి తోడు ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న స్థానికులు కూడా ఇదే ట్రాన్స్‌ఫార్మర్ నుండి విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడం వల్ల లోడ్ విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ఈ అధిక లోడ్ కారణంగానే ఓల్టేజీ హెచ్చుతగ్గులు ఏర్పడి, షార్ట్ సర్క్యూట్‌కు దారి తీసి విలువైన డయాలసిస్ యంత్రాలు కాలిపోయాయని వారు స్పష్టం చేశారు. ఈ ప్రమాదం కారణంగా గురువారం డయాలసిస్ చేయించుకోవాల్సి న రోగులకు తీవ్ర అంతరాయం కలిగింది. అయితే రోగుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని, గురువారం నాటి విడతను శుక్రవారం నాడు నిర్వహించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. వింజమూరు మండలంలో మొత్తం 43 మంది డయాలసిస్ రోగులు ఉన్నారు. వీరిలో కొందరికి రోజు మార్చి రోజు, మరికొందరికి వారంలో రెండు రోజులు చొప్పున అత్యంత నిశితంగా చికిత్స అందించాల్సి ఉంటుంది. ఇలాంటి తరుణంలో యంత్రాలు పాడవడం రోగుల ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉంది. ఉన్నతాధికారులకు ఈ దారుణ పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో పాటు, డయాలసిస్ కేంద్ర నిర్వాహకులకు, ఉన్నత వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ కేంద్రానికి యంత్రాలను సరఫరా చేసి నిర్వహిస్తున్న రోహి కేర్ సంస్థ ప్రతినిధులు వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని రోగులు, వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. లేని పక్షంలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి





వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించాలని 65కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అత్యవసరమని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కనీసం 65 కేవీ సామర్థ్యం గల పెద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని వైద్యులు, విద్యుత్ నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే ఓల్టేజీ సమస్యలు తలెత్తకుండా, డయాలసిస్ యంత్రాలు సురక్షితంగా పని చేసి రోగులకు నిరంతరాయంగా సేవలు అందుతాయని స్పష్టం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల వైపు ప్రజల అడుగులు

**– మన బడి– జ్ఞానబాటతో బిల్లుపాడు జడ్పీ హైస్కూల్ అవగాహన ర్యాలీ**



**చేజర్ల, మే 14, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు కేవలం చదువు చెప్పే కేంద్రాలుగానేకాకుండా. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న విద్యా ఆలయాలుగా మారుతున్నాయని విద్యావేత్తలుపేర్కొంటున్నారు. నాణ్య మైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధా యు లు, ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులను ఉన్నత లక్ష్యా ల వైపు నడిపి స్తు న్నాయని వారు అభిప్రాయప డుతు న్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించేందుకు చేజర్ల మండలంలోని బిల్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. మన బడి– జ్ఞానబాట కార్యక్రమానికి విశేష స్పందనః అడ్మిషన్ వారోత్సవాల సందర్భంగా గురువారం యనమదల గ్రామంలో మన బడి– జ్ఞానబాట పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కొండారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సదుపాయాలు, నాణ్యమైన బోధన గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ లెర్నింగ్ వంటి అనేక సౌకర్యాలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరుగుతోందని, ప్రతి చిన్నారి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ప్రతి చిన్నారికి విద్యహక్కు బడి ఈడు ఉన్న ప్రతి చిన్నారి చదువుకోవడం హక్కు. ఆ హక్కు సాకారం కావాలంటే ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమ వేదిక అని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులు ముందుకు రావాలని, సమాజం మొత్తం కలిసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గ్రామస్తుల ఉత్సాహభరిత భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాదాల రవిబాబు, ఇతర ఉపాధ్యా యులు, విద్యార్థులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో విద్యపట్ల చైతన్యం పెంపొందించే ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది.

## ఇంటి పండుగలా మహానాడుకు తరలిరండి



**కొడవలూరు, మే 14 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహానాడు విజయవంతంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహనాడు కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం తమ ఇంటి పండుగలా భావించి భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక్కొక్కరు తప్పకుండా మహానాడుకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరకట్టి మల్లికార్జున్,కొడవలూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మయూరి సిద్ధార్థ, గ్రామ పార్టీ కార్యదర్శి మోహన్ రావు, బండి కిరణ్ కుమార్, బండి అనిల్ కుంబ్లే, గోళ్ళ బాబి, బండి ప్రవీణ్, దొడ్డబోయిన సుమన్, కరీముల్లా, దయాకర్ నాయుడు, విజయ్, కలిచేటి హరి, వెంకటేశ్వర్లు, కిషోర్, దానం, భాస్కర్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థుల ప్రతిభ వికాసం



**కొడవలూరు, మే14 ప్రభాతవార్త:** స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు పలు సృజనాత్మక కార్య క్రమాలు నిర్వహించారు. శిబిరానికి హాజరైన విద్యార్థుల చేత మొదటగా పుస్తక పఠనం చేయించారు. అనంతరం "మంచి స్నేహం" అనే అంశంపై తెలుగులో నీతికథలు చెప్పించి, వాటిని వ్రాయించారు.ఈ సందర్భంగా లైబ్రేరియన్ కె. రాజేశ్వరి విద్యార్థులకు డ్రాయింగ్లో మెళకువలు నేర్పించి, చిత్రలేఖనం వేయించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పఠనం, కథల రచన, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు ఉపయోగపడుతున్నాయని ఆమె తెలిపారు.

## వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థుల సందడి



**విడవలూరు, మే 14 ప్రభాతవార్త:** స్థానిక శాఖ గ్రంథాలయం విడవలూరులో గురువారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. శిబిరంలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం, లైబ్రరీ విశిష్టతపై అవగాహన, క్రీడలు, క్విజ్ పోటీలు తదితర కార్యక్రమాలు లైబ్రేరియన్ నిరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించడంతో పాటు విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. శాఖ గ్రంథాలయం విడవలూరులో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరానికి తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో పంపించి, వారి ఉన్నత భవిష్యత్తుకు తోడ్పడాలని లైబ్రేరియన్ నిరూప కోరారు.

## గౌడ బిడ్డ ప్రతిభ.. అభినందనల జల్లు!

**యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**



**విడవలూరు, మే 14 ప్రభాతవార్త:** గౌడ యువత రాజకీయ, విద్యా, వ్యాపార రంగాల్లో రాణించి, అన్నారెడ్డిపాలెం వంటి గ్రామాల నుంచి అంతరిక్షం దాకా ఎదిగేలా కృషి చేయాలని గౌడ సంక్షేమ సం ఘం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు తిరకాల శ్రీనివాసులు గౌడ్ పిలుపునిచ్చారు. విడవలూరు మండలం అన్నారెడ్డిపాలెంలో గురువారం పర్యటంచిన జిల్లా నూతన కమిటీకి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో గౌడ సొసైటీల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. గీత కార్మికులకు లైసెన్సులు, గుర్తింపు కార్డులు మంజూరు చేయించే బాధ్యతను సంఘం తీసుకుంటుందని హామీ ఇచ్చారు."ప్రతిభకు పట్టాభిషేకం"ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000కి గాను 988 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన స్థానిక విద్యార్థిని దద్దోలు ఉషారాణిని సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఆమె ప్రతిభను అభినందిస్తూ రూ. 5 వేల నగదు బహుమతిని అందజేశారు. ఉషారాణి ఉన్నత చదువులకు భవిష్యత్తులో అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు భరోసా ఇచ్చారు.పాల్గొన్న ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అన్నం దయాకర్, దద్దోలు చక్రపాణి, తుళ్లూరు మల్లికార్జున, ఎంపులూరు భాస్కర్, ఏపూరి రమేష్, ముక్కు రాధాకృష్ణ, మారుబోయిన శ్రీనివాసులు, దద్దోలు రమణయ్య, తాత బాలకృష్ణ, ఉదయగిరి శ్రీనివాసులు, దద్దోలు పవన్ తేజ, కుడుముల మోహన్, మడపర్తి చంద్రమోహన్, కోసూరు శ్రీహరి, సింహాద్రి అయ్యప్ప, పైడగాని నాగేశ్వరరావు, పెద్దమాల శేఖర్, సొరగాని గోపి, బండ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వీర చలపతిరావు



**కొడవలూరు , మే 14 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన దివ్య–డానియేలు వివాహ మహోత్సవానికి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు వీరి చలపతిరావు హాజరయ్యారు.నార్త్ రాజుపాలెంకు చెందిన పిలిక్స్ విజయ్కుమార్, పద్మావతి దం పతుల కుమార్తె దివ్య వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, మే14 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబ ద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. అనంతరం ఆలయ ప్రాంగ ణంలో వైభవంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దాసరరాజు హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## డ్రాయింగ్‌పై విద్యార్థులు దృష్టి సారించాలి



**కోవూరు, మే14 ప్రభాతవార్త :** బాల బాలికలు ఈ వేసవి సమయంలో తమ విలువైన కలాన్ని వృథా చేసుకోకుండా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయుడు జి. జయరాం తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖ గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా చిన్నారులకు డ్రాయింగ్‌పై దృష్టి సారించేలా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల్లో చిన్నారులు పాల్గొనడం వలన వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డలను వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొనేలా తమవంతు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీశైల, ఖాజావలి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేరితేనే మంచి భవిష్యత్

**– బడి పిలుస్తోంది కార్యక్రమంలో అవగాహన**



**తోటపల్లి గూడూరు, మే 14, ప్రభాతవార్త :** రావూరు వారి కండ్రిగ పాఠశాలలో గురువారం నిర్వహించిన బడి పిలుస్తోంది కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జయరామా నాయుడు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం వల్ల కలిగే ప్రయోజనాలపై తల్లి దండ్రులకు వివరించారు. వరిగొండ సముదాయం ప్రధానోపాధ్యాయుడు సురేందర్, ఉపాధ్యాయులు విద్యుల్లత, సునీత, కౌసల్య, కామాక్షమ్మ, సమన్వయకర్త మల్లిఖార్జున్, ప్రత్యేక శిక్షణ బోధకురాలు లావణ్య, అంగన్‌వాడీ సిబ్బంది, పాఠశాల నిర్వహణ సంఘ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, దుస్తులు వంటి సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమం ఫలితంగా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే ముగ్గురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం విశేషంగా నిలిచింది.

## ఆకాశమే హద్దుగా విద్యార్థులు ఎదగాలి



**కావలి, మే 14 ప్రభాతవార్త :** ఆకాశమే హద్దుగా విద్యార్థులు ఎదిగి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కావలి రూరల్ మండలం సర్వాపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు తోట వెంకటేవ్వర్లు తెలిపారు. పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో యూటిఎఫ్ కావలి రూరల్ మండలం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎస్‌కె.ముజిల్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన పదత తరగతి అభినందన సభలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రథమ శ్రేణిలో రావడంపై చిలకా శరణ్య, ద్వితీయ శ్రేణిలో ప్రతిభ కనపరచిన కోనంకి హర్షవర్ధన్‌లను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను సన్మానించారు. ఈ ప్రతిభా విద్యార్థుల వెనుక ఉపాధ్యాయులు విద్యార్థుల కృషి, తల్లిదండ్రులు పట్టుదల కలదన్నారు. అనంతరం యూటిఎఫ్ కావలి మండల శాఖను అభినందించారు.ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రూరమల్ మండలం యూటిఎఫ్ అధ్యక్షులు ఎస్‌కె.ముజిబ్, ప్రధాన కార్యదర్శి వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చలపతిశర్మ, జిల్లా కార్యదర్శి ఐహెచ్ఎల్ ప్రసాద్, దాతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు స్వీయ అవగాహన అవసరం



**కోవూరు, మే14 ప్రభాతవార్త :** కిశోర బాలికలు బలవర్ధకమైన పౌష్టికాహారం, తదితర అంశాలపై స్వీయ అవగాహన అవసరం ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమా అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని చెర్లో గాంధీ సంఘం గిరిజన కాలనీలో గురువారం బాలికలకు కిశోర విజ్ఞానంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా కిశోర బాలికలు ఈ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు చేసుకోవడం వలన వచ్చే అనర్థాలను ఈ సందర్భంగా కిశోర బాలికలకు, తల్లులకు అవగాహన కల్పించారు. వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే వివాహాలు చేయాలని, అట్లు కాక బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నరమన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పెంచలమ్మ, , తల్లులు , ఆయా ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



**కోవూరు,మే14ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు కావాల్సిన మెరుగైన విద్య అందుతుందని దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో–2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ శ్రీనివాస నగర్ కాలనీలో గురువారం బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశా లలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో వారికి కావాల్సిన విద్యాపరమైన కిట్లు ఉచితంగా అందజేయడమే కాకుండా నాణ్యమైన భోజనం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. దీనికి తోడు విశాలమైన క్రీడా ప్రాంగణాలు విద్యార్థులకు ఆటలు కూడా నేర్పేందుకు ఫిజికల్ డైరెక్టర్లు , పీఈటీలు ఉన్నారన్నారు. దీనికి తోడు విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. ఇటువంటి మంచి అవకాశాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు , తల్లులు ఉన్నారు.

## వేసవి శిబిరంలో సైన్స్ ప్రయోగాలు



**మర్రిపాడు,మే14,ప్రభాతవార్త :** విద్యార్థులు బాల్యం నుండే శాస్త్ర సాంకేతిక రంగాల్లో మారుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అభివృద్ధి చెందాలని లైబ్రేరియన్ సూచించారు. గురువారం వేసవి విజ్ఞాన శిబిరాలకు హాజరైన విద్యార్థులు వస్తువులు మండేందుకు ఆక్సిజన్ అవసరమని , నీటి సాంద్రత, వర్షపునీటిని శుద్ధి చేయడం తదితర సైన్స్ విషయాలను ప్రయోగాల ద్వారా నిరూపణ చేయడం అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రయోగాలు చేసిన విద్యార్థులు అందరినీ లైబ్రేరియన్ డి.నారాయణరావు, ఉపాధ్యాయుడు జి.వెంకటేశ్వర్లు, కదిరినాయుడుపల్లి పుస్త క పంపిణీ కేంద్రం నిర్వాహకురాలు బి.ప్రభావతి , గ్రామ నివాసి మద్దిపాటి శ్రీనివాసులు నాయుడు తదితరులు అభినందించారు.

## మర్రిపాడు కెజిబివి జిల్లా టాపర్లకు ఘనసత్కారం



**మర్రిపాడు,మే14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మర్రిపాడు కస్తూరీభాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు 10వ తరగతి , ఇంటర్మీడియట్ పరిక్షా పలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు కెజిబివి మేనేజ్‌మెంట్‌లో 10వ తరగతి లో జిల్లాస్థాయిలో మొదటి 3 స్థానాలు సాధించిన మస్తానమ్మ 584 మార్కులు , మహిత 581మార్కులు, మేరి 579మార్కులు , ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అకౌంట్స్ అన్డ్‌టాక్సేషన్ గ్రూపు నందు కెజిబివి మేనేజ్‌మెంట్‌లో జిల్లాలోని మొదటి రెండు స్థానాలు సాధించిన దీక్ష, 1000కి 974మార్కులు, రేణుమతి 964మార్కులు, మొదటి సంవత్సరనంలో ఇదే గ్రూపులో జిల్లాలోని మొదటి రెండుస్థానాలు సాధించిన స్వాతి 500కి485మార్కులు , శ్రీలక్ష్మి 478మార్కులు, కెజిబివి ప్రిన్స్‌పాల్ లక్ష్మీదేవిలను జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం లో ఎపిసి వెంకటసుబ్బయ్య, ఎఎంఒ సుధీర్‌బాబుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రిన్స్‌పాల్ లక్ష్మీదేవి ఆనందం వ్యక్తం చేస్తూ తమ పాఠశాలలోని ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది అందరూ కలసికట్టుగా పనిచేసి విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు పొందడానికి కారణమయ్యారన్నారు. 10వ తరగతిలో 10మంది 550మార్కులకు పైన, 17మందికి 500మార్కులు పైన సాధించడం , పరిక్ష రాసిన విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో విజయం సాధించడం తమ పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావానికి , కృషికి నిదర్శనమన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన, మహానాడును జయప్రదం చేయాలి



**బిట్రగుంట మే 14 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గం లోని తుమ్మలపెంట గ్రామంలో మే 19వ తేదీన మత్స్యకార భరోసా కార్యక్రమంలో పాల్గొనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను, ఈనెల 27, 28,29 తేదీలలో జరిగే రాష్ట్ర మహానాడు కొడవలూరు మండలం కిసాన్ సెజ్ లో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టిడిపి కన్వీనర్ ఎం నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు మండల పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మండల స్థాయి నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేసిన సూచనలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్ సుదీర్ బాబు తదితర నేతలు హాజరుఅయినారు.

**డాక్యుమెంట్స్ పోయినది**

పెమ్మారెడ్డి శ్రీనివాసుల రెడ్డి, తండ్రి లేట్ వెంకటరమణారెడ్డి వారి ఇల్లు, ఖాళీ స్థలంకు సంబంధించిన 1978 సంవత్సరం రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.357 అసలు పత్రం 24.04.2026న కోడూరు నుండి టి.పి. గూడూరు వెళుతుండగా మార్గమధ్యంలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

**Cell No: +91 83329 93099.**

## సమస్యల్ని పరిష్కరించుకుంటు ముందుకు నడుద్దాం టిడిపి కన్వీనర్ మునగాల

**జలదంకి, మే 14, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టి కుటుంబంలో చిన్న,చిన్న సమస్యలుంటే సామరస్యంగ పరిష్కరించుకొని పార్టీ బలోపేతం దిశగ ముందుకెళదామ ని టిడిపి జలదంకి మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి పిలుపునిచ్చాడు.గురువారం స్థానిక పార్టి కార్యాలయంలో మండల పార్టి సమావేశం జరిగింది.ఈసం దర్భంగ మునగాల మాట్లాడుతు ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇక నుంచి పకడ్బందిగ పార్టి నిర్ణయాల మేరకే ఏకార్యక్రమైన జరుగుతుందని స్పష్టంచేశాడు.గ్రామ కమిటి అద్యక్షుడు, కార్యదర్శులు పార్టీకి సంబందించిన సమాచారం అందరికి పాస్ చేస్తారని అన్నారు. పార్టీ శ్రేణులకు,నాయకులకు సంబందిత సమాచారం పక్కాగ అందుతుందని చెప్పారు.ఎలాంటి జాప్యానికి తావులేకుండ సమాచార లోపం లేకుండ అన్ని ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు వివరించాడు.ఇలాంటి పకడ్బంది చర్యలతో మునుముందు జరగబోయే స్థానిక సంస్థల సమరంలో విజయదుందుబి మ్రోగిద్దామని హర్షద్వానాలమద్య తెలిపాడు.ఇతర పార్టీలనుంచి వచ్చిన నేతల విషయంలో ఆరోగ్యకరమైన వాతావరణం వుంటుందని అదే క్రమంలో పార్టీని నమ్మకొని అనాదిగ కాపుకాస్తున్న నేతలు,కార్యకర్తలను ఎక్కడ విస్మరించే స్థితి వుండదని కుండబద్దలు కొట్టాడు.ఈసమావేశంలో సీనియర్ నేతలు వంటేరు జయచంద్రారెడ్డి,మాజి కన్వీనర్లు పులిగుంట మధుమోహన్‌రెడ్డి,పూనూరు భాస్కర్‌రెడ్డి సొసైటి ప్రసిడెంట్ కరియావుల అప్పలనాయుడు తదితర నేతలు పార్టీ భవిత విషయంలో ముందు చూపుతో అనుసరించాల్సిన విది విదానాలను తమ అనుభవ పూర్వకతను వ్యక్తపరచారు.మరికొందరు పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న తంతును గూర్చి పెదవివిరిచారు.వైసిపి నుంచి వచ్చిన,వస్తున్న నేతల విషయంలో లౌక్యత కనపరచాలని ఒకింత అసంతృప్తిగానే వ్యక్తపరచడం ఇక్కడ గమనార్హం.మొత్తంగ సమావేశం ఎపుడు లేనంతగ వాడి వేడిగ జరిగిందనే చెప్పాలి.అనంతరం కొత్తగ పార్టీ పదువులు పొందిన వారిని కన్వీనర్ మునగాల పరిచయం చేశాడు.ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల పార్టీ నేతలు పాల్గొన్నారు.

## దుత్తలూరులో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్



**దుత్తలూరు మే 14 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన దుత్తలూరు సెంటర్ సమీపంలోని కరెంట్ ఆఫీస్ సమీపంలో గల కాలనీలో గురువారం పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఉదయగిరి సిఐ వెంకట్రావ్ ఆధ్వర్యంలో ఉదయగిరి,దుత్తలూరు వరికుంటపాడు ష్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది కార్డెన్ సెర్చ నిర్వహించారు.ఈ సందర్బంగా సరైన పత్రాలు లేని 17 బైకులను గుర్తించి స్వాధీనం స్వాధీనం చేసుకొని పరిశీలనలో ఉంచారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతు జిల్లా పోలీస్ ఉన్నతాధికారు ఆదేశాల మేరకు కాలనీలో ఇళ్ళను విస్తృతంగా తనీఖి చేసి అనుమానస్పద వ్యక్తులు,వాహనాలు అసాంఘిక కార్యక లాపాలపై ప్రత్యేకనిఘా ఉంచామన్నారు. అలాగే స్దానిక ప్రజలకు సైబర్ మోసాలు, హెల్మెట్ వినియోగం మాదక ద్రవ్యాల దుర్వినియోగం రోడ్డు భద్రత నిబంధనలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తు సమాచారం అందించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు మత్తు పదార్దాల వినియోగం మత్తు పదార్దాల సరఫతా తదితర వాటికి సంబందించి పోలీసులకు సమాచారం అందిం చాలన్నారు. శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడానికి ఈకార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పి.ఆదిలక్ష్మీ, మహేంద్ర, మదుసూదన్‌రావు,ఆళ్ళ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## కావలి ఆర్టీసి డిపోలో ఆన్‌కాల్ డ్రైవర్ ఉద్యోగ అవకాశాలు డిపో మేనేజర్ ఆదినారాయణ



**కావలి, మే 14 ప్రభాతవార్త :** కావలి ఆర్టీసి డిపో పరిధిలో ఆన్‌కాల్ పద్ధతిలో ఉద్యోగం చేసేందుకు ఆసక్తిగల హెవి వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు ధరఖాస్తు చేసుకోవాలని ఏపిఎస్ ఆర్టీసి కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హెవి డ్రైవింగ్ లైసెన్స్ పొంది 18నెలలు పూర్తి అయిన వారు అర్హులని ఆయన తెలిపారు. వీరిని అవసరమైనప్పుడు డ్యూటీకి పిలుస్తారని తెలిపారు. ఆసక్తికలిగిన డ్రైవర్లు ధరఖాస్తులను డిపోలో శనివారం మే16లోపు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాకలు 7569552952, 9966009395 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఎంపికైన వారికి సోమవారం నుంచి శిక్షణ ఇస్తారని డిపో మేనేజర్ తెలిపారు.

## పదవతరగతి విద్యార్థులను అభినందించిన యూటిఎఫ్




**కావలి, మే 14 ప్రభాతవార్త :** యూటిఎఫ్ కావలి రూరల్ మండలశాఖ ఆధ్వర్యంలో శ్రీసాయి డిగ్రీ కళాశాలలో గురువారం పదవతరగతిలో అత్యంత ప్రతిభ కనపరచిన ప్రభుత్వ బాలబాలికలకు అభినందన సభను నిర్వహించి విద్యార్థులకు అభినందనలు తలెఇపారు. ఈ కార్యక్రమానికి యూటిఎప్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ, జిల్లా కార్యదర్శి ఐహెచ్ఎల్ ప్రసాదులు పాల్గొని మాట్లాడారు. యూటిఎప్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు సామాజిక స్పృహలో భాగంగా జిల్లాలోనే మొదటగా, విజయవంతంగా అభినందన సభను నిర్వహించిన మండలశాఖను అభినందించారు. అనంతరం యూటిఎప్ గతంలో చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులతో చదువులో మమేకంగా ఉండాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను, దాతలను వాలువా, మెమోంటో, ఫైల్‌ను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ మండల అధ్యక్షులు ముజీబ్‌అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శి పిచెన్నక్రిష్ణయ్య, రాజేశ్వరి, సలీం, విశ్రాంత ఉపాధ్యాయులు గౌస్‌బాషా, అజిత్‌బాబు, అంకుల్, హాజరత్తయ్య, సిద్దిక్ జయరాజ్, అజిత్‌బాబు, ఎం.కొండయ్య, ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సరఫరా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరి



**సీతారామపురం మే 14 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని గుండుపల్లి ఆరోగ్య కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరను గతరాత్రి దొంగలు ధ్వంసం చేసి అందులోని కాపర్ రాగిని కాయిల్స్‌ను ఎత్తుకొని వెళ్లారు.,కేవలం కాపర్ వైర్ ఆయిల్‌కోసం దొంగతనాలకు తెగపడుతున్నారు.దీనితో గ్రామంలో కరెంట్ సరఫరా ఆగిపోవడంతో వేసవి నేపద్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. విద్యుత్ ఘటనా స్దలానికి చేరుకొని పరిశీలించి ప్రత్యామ్నయంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ అందించారు.

## సెన్సస్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసిల్దారు



**సంగం మే 14 ప్రభాతవార్త :** సంగం మండలం సిద్దీపురం గ్రామంలో సెన్సస్ కార్యక్రమాన్ని తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు పరిశీలించారు. సెన్సస్ నిర్వహణ తీరును అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు సెన్సస్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సరైన సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## అక్రమ లేఅవుట్లపై నుడా ఉక్కుపాదం

**- ఇస్కపాలెంలో జేసీబీలతో రోడ్లు, కాలువల ధ్వంసం**
**- అనుమతుల్లేని వెంచర్లపై టౌన్ ప్లానింగ్ అధికారుల ఆకస్మిక దాడులు**



**తోటపల్లి గూడూరు, మే 14, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా నుడా పరిధిలో విస్తరిస్తున్న అక్రమ లేఅవుట్లపై రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం, వెంకటాచలం, తోటపల్లి గూడూరు, ఇందుకూరుపేట, మనుబోలు, బోగోలు, కావలి, రాపూరు, జలదంకి, వరికుంటపాడు మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా సుమారు 130 ఎకరాల్లో 24 అక్రమ లేఅవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాలెం పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్లపై బుధవారం అధికారులు జేసీబీలతో చర్యలు చేపట్టారు. పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఒక వెంచర్‌తో పాటు ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో అభివృద్ధి చేసిన మరో లేఅవుట్‌లో రోడ్లు, కాలువలను తవ్వి ధ్వంసం చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి, రోడ్లు చూపిస్తూ ప్లాట్ల విక్రయాలకు ప్రయత్నిస్తున్నారని అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఇప్పటికే ఎల్‌ఆర్‌ఎస్ పథకం ద్వారా క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశాలు ఇచ్చినా స్పందించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసే ప్రజలు భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇటువంటి వెంచర్లకు రిజిస్ట్రేషన్లు, విద్యుత్ కనెక్షన్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించబోమని స్పష్టం చేశారు. స్థలాలు కొనుగోలు చేసే ముందు సంబంధిత శాఖల అనుమతులు పూర్తిగా పరిశీలించాలని ప్రజలకు సూచించారు. ఇస్కపాలెం పంచాయతీ పరిధిలో వరుసగా అక్రమ లేఅవుట్లు వెలుస్తుండటంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కళ్లముందే అనుమతుల్లేని వెంచర్లు ఎలా ఏర్పడ్డాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అక్రమ లేఅవుట్ల వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జనగణనలో తోటపల్లి గూడూరు దూసుకుపోతుంది

**- ఇండ్ల గణనపై జిల్లా టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు**



**తోటపల్లి గూడూరు, మే 14, ప్రభాతవార్త :** జనగణన–2027లో భాగంగా చేపట్టిన తొలి దశ ఇండ్ల గణన కార్యక్రమం తోటపల్లి గూడూరు మండలంలో జోరుగా కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సెన్సస్ టాస్క్ ఫోర్స్ బృందం గురువారం మండలంలోని పలు గ్రామాలను ఆకస్మికంగా సందర్శించి గణన ప్రక్రియను పరిశీలించింది. వరిగొండ, రావూరు వారి కండ్రిగ ప్రాంతాల్లో జరుగుతున్న ఇండ్ల గణన విధానాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, గణకులు సేకరిస్తున్న వివరాలను తనిఖీ చేశారు. జిల్లా టాస్క్ ఫోర్స్ బృందంలో రాజమోహన్ రెడ్డి, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల గణాంకాధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 90 మంది సచివాలయ సిబ్బంది గణకులుగా, 15 మంది మండల స్థాయి అధికారులు పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 40 శాతం ఇండ్ల గణన పూర్తి అయినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రెడ్డి ప్రసన్న, రంగమ్మతో పాటు ఎన్యుమరేటర్లు విద్యాసాగర్, సుమలత, ధృవకుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## మాలేపాటి సుబ్బానాయుడు జయంతి వేడుక

**- మెగా వైద్య శిబిరం ఏర్పాటు**



**దగదర్తి,మే 14 ప్రభాతవార్త :** మాలేపాటి సుబ్బానాయుడు జయంతి సందర్భంగా మాలేపాటి రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో మాలపాటి సుధాకర్‌నాయుడు కంచర్ల సునీల్ మాలేపాటి నరేష్, మాలేపాటి లోకేష్ దగదర్తి గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కారక్యక్రమానికి ముఖ్య అతిథిగా బీద రవిచంద్ర పాల్గొన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ ఆప్త మిత్రుడు మాలేపాటి సుబ్బానాయుడు మృతి తీరని లోటని, ఆయన సేవలు ఎన్నటికి మర్చిపోలేమని, 44 సంవత్సరాల తెలుగుదేశంపార్టీకి విశేష సేవలందించారు. సుబ్బానాయుడు కుటుంబానికి అండగా ఉండటం మా నైతిక బాధ్యత ఆయన జయంతి సందర్భంగా వైద్య శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వైద్య శిబిరం సందర్భంగా మిత్రుడిని స్మరించుకునే అవకాశం దక్కిందన్నారు. మాలేపాటి సుబ్బానాయుడు జయంతి సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి సుబ్బానాయుడు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా



అధ్యక్షులు బీద రవిచంద్ర తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో సేవలందించిన మాలేపాటి సుబ్బానాయుడు 61వ జయంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని ఎవరు ఊహించనటువంటి విధంగా సుబ్బానాయుడుని మనం కోల్పోయాం అన్నారు. స్వర్గీయ మాలేపాటి రామానాయుడు హయాం నుంచి దగదర్తి మండలంలో ప్రజల కోసం తెలుగుదేశం పార్టీం కోసం వారి కుటుంబ సభ్యులు నిరంతరం పని చేస్తున్నారు. దాదాపు ఈ కుటుంబంతో నాకు 35ఏళ్ల అనుబంధం ఉంది. సుబ్బానాయుడు, భానులు ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉన్నారు. అలాంటి వారిని కోల్పోవడం మనందరి దురదృష్టం వారి కుటుంబానికి సీఎం చంద్రబాబు లోకేష్ పల్లా శ్రీనివాస్ జిల్లా నాయకత్వం అండగా ఉంది. ఇది మా నైతిక బాధ్యత కూడా, సుబ్బానాయుడు జయంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు ఆర్థోపెడిక్ డాక్టర్ పెంచలయ్య, చిన్న పిల్లల డాక్టర్, అలాగే న్యూరాలజీ డాక్టర్ వైష్ణవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. పేద కుటుంబాల విద్య, వైద్యం కోసం పని చేస్తామని సుబ్బానాయుడు కుటుంబం ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. సుబ్బనాయుడు కుటుంబానికి భగవంతుడి దీవెనలు ఉండాలని, మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయండి

**బిట్రగుంట మే 14 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెం నుండి కోవూరు పల్లి గ్రామాల మధ్య వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రెండు గ్రామాలకు చెందిన ప్రజానీకం అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రెండు గ్రామాల మధ్య రాత్రుల సమయంలో వెళ్లాలంటే చోరీల భయంతో పాటు, విషక్రిముల బెడద కూడా తీవ్రంగా ఉందని దీంతో ప్రజలు రాకపోకలు సాగించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జిల్లాలో రూ.570 కోట్లతో ఆర్‌డీఎస్ఎస్ పనులు వేగవంతం

**- ఈఈ పరంధామయ్య - 1120 గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్ లక్ష్యం**
**- ఇప్పటికే 503 గ్రామాల్లో పూర్తి**
**- అగ్రికల్చర్ ఫీడర్ల విభజనతో గ్రామాల్లో విద్యుత్ అంతరాయం తగ్గింపు**
**- పాత విద్యుత్ నెట్‌వర్క్‌కు గుడ్‌బై - కొత్త పోల్స్, కొత్త కండక్టర్ల ఏర్పాటు**
**- గ్రామాభివృద్ధికి వినియోగదారుల సహకారం అవసరం**





**నెల్లూరు, మే 14, ప్రభాతవార్త–వైద్యం :** ఎంఆర్టీ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) కె. పరంధామయ్య మాట్లాడుతూ జిల్లాలో ఆర్‌డీఎస్ఎస్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఫేజ్1 కింద రూ.520 కోట్లు, ఫేజ్2 కింద రూ.50 కోట్లు కలిపి మొత్తం రూ.570 కోట్ల వ్యయంతో జిల్లాలో ఆర్‌డీఎస్ఎస్ పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

♦ ఫేజ్1లో 336 ఫీడర్లు, ఫేజ్2లో 37 ఫీడర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ స్కీం ద్వారా జిల్లాలో 1120 గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్ అందించడమే లక్ష్యమని, ఇప్పటివరకు 503 గ్రామాల్లో పనులు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

♦ ఈ స్కీం కింద మొత్తం 160 అగ్రికల్చర్ ఫీడర్లను వేరు చేస్తున్నామని, ఇప్పటివరకు 1350 త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సబ్‌స్టేషన్ల నుండి అగ్రికల్చర్ ఫీడర్లను వేరు చేయడం వల్ల ఇండ్లు, షాపులకు ప్రత్యేక ఫీడర్లు అందుబాటులోకి వచ్చి గ్రామాల్లో విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు.

♦ గతంలో అన్ని ఫీడర్లు కలిపి ఉండటంతో వ్యవసాయ ఫీడర్ల మరమ్మతుల సమయంలో గృహ వినియోగదారులకు కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడేదని, ప్రస్తుతం ఫీడర్ల విభజనతో ఆ సమస్య పూర్తిగా తొలగిపోతుందని చెప్పారు. సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో ఆర్‌డీఎస్ఎస్ పనులన్నీ పూర్తి చేస్తామని, దీని ద్వారా గ్రామాల్లో విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతం అవుతుందని తెలిపారు. తద్వారా పరిశ్రమలు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

♦ విద్యుత్ ప్రమాదాలను తగ్గించే దిశగా పాత స్తంభాలు, పాత కండక్టర్ల స్థానంలో కొత్త పోల్స్, కొత్త కండక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఈ స్కీం ద్వారా 62 వేల పోల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

♦ ఈ సందర్భంగా వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం గ్రామాల్లో సరైన స్థలాలు కేటాయించడంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధి, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం చేపడుతున్న ఈ పనులకు ఎవరూ అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని కోరారు.

♦ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆర్‌డీఎస్ఎస్ పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా ప్రస్తుతం సర్వేపల్లి నియోజకవర్గంలో పనులు వేగంగా పూర్తిచేస్తున్నామని శ్రీ పరంధామయ్య తెలిపారు

## దాత్రీమాత బచావో అమలును వేగవంతం చేయండి

**- జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవాణి**

**నెల్లూరు అగ్రికల్చర్, మే 14, ప్రభాతవార్త :** రైతు సేవల అమలుపై జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి



ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం, నెల్లూరు నుండి వర్చువల్ వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, అన్ని సబ్ డివిజన్‌ల వ్యవసాయ సహాయ సంచాలకులు, రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్, ఏపీఎఫ్ఆర్ నమోదు, దాత్రీమాత బచావో కార్యక్రమాల అమలుపై విస్తృత సమీక్ష నిర్వహించారు. ఆయా కార్యక్రమాలను వేగవంతంగా సమర్ధవంతంగా అమలు చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారులను ఆదేశించారు.

## నగర వనం పనులపై సోమిరెడ్డి సమీక్ష



**నెల్లూరు, మే 14, ప్రభాతవార్త–వైద్యం :** నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో అటవీ, డ్వామా, నుడా అధికారులతో సమీక్ష నిర్వహించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డివెంకటాచలం వద్ద చేపట్టిన నగరవనం పనుల ప్రగతిని సోమిరెడ్డికి వివరించిన అధికారులుత్వరితగతిన పనులను పూర్తి చేసి నగరవనంకు పర్యాటక రూపు తేవాలని సూచించిన సోమిరెడ్డి అటవీ, డ్వామా, నుడా నిధులతో పాటు సీఎస్ఆర్ నిధుల వినియోగంపై చర్చసీఎస్ఆర్ నిధులు కేటాయించాలని సమావేశంలోనే ఫోన్ ద్వారా అదానీ ఫౌండేషన్, శీనిలి కంపెనీ ప్రతినిధులను కోరిన సోమిరెడ్డి నగర వనం పనులపై సోమిరెడ్డి సమీక్ష నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో అటవీ, డ్వామా, నుడా అధికారులతో సమీక్ష నిర్వహించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకటాచలం వద్ద చేపట్టిన నగరవనం పనుల ప్రగతిని సోమిరెడ్డికి వివరించిన అధికారులు త్వరితగతిన పనులను పూర్తి చేసి నగరవనంకు పర్యాటక రూపు తేవాలని సూచించిన సోమిరెడ్డి అటవీ, డ్వామా, నుడా నిధులతో పాటు సీఎస్ఆర్ నిధుల వినియోగంపై చర్చ సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని సమావేశంలోనే ఫోన్ ద్వారా అదానీ ఫౌండేషన్, శీనిలి కంపెనీ ప్రతినిధులను కోరిన సోమిరెడ్డి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వెంకటాచలం నగర వనంను రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని సూచించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న డీఎఫ్ఓ మహబూబ్ బాషా, రేంజర్ మాల్యాద్రి, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, ఏపీడీ గాయత్రి, ఎంపీడీఓ కల్పన, నుడా డీఈ బాలకోటయ్య తదితరులు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వెంకటాచలం నగర వనంను రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని సూచించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న డీఎఫ్ఓ మహబూబ్ బాషా, రేంజర్ మాల్యాద్రి, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, ఏపీడీ గాయత్రి, ఎంపీడీఓ కల్పన, నుడా డీఈ బాలకోటయ్య తదితరులు

## 108లో ఆడబిడ్డ ప్రసవం



**సైదాపురం, మే 14, ప్రభాతవార్త :** ఓ గర్భిణీ పురిటి నొప్పులతో బాధపడుతూ 108 అంబులెన్స్‌లో ఆడ బిడ్డను ప్రసవించింది. మండల పరిధిలోని చీకవోలు గ్రామానికి చెందిన వి.శ్రీలేఖ అనే మహిళకు గురు వారం పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108కి సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది సకాలంలో ఆ గ్రామానికి చేరుకుని పురిటినొప్పులతో బాధపడుతున్న శ్రీలేఖను అంబు లెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువకావడంతో ఈఎంటీ ప్రసవం చేశారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో వారిని రాపూరులోని గవర్నమెంట్‌కు తరలించారు. దీంతో 108 సిబ్బంది ఈఎంటీ బాబురావు, వెంకటరమణలకు శ్రీలేఖ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాబ్ మేళాకు విశేష స్పందనహాజరైన 800 మంది



**నెల్లూరు, మే 14, ప్రభాతవార్త–విద్య :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ లో గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. జిల్లాలోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు,గ్రామీణ ప్రాంతాల 800 మంది నిరుద్యోగ యువత,విద్యార్థులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు.ఈ మెగా జాబ్ మేళాలో 25కు పైగా ప్రముఖ జాతీయ,అంతర్జాతీయ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాయి. ముఖ్యంగా టెక్ మహీంద్రా,టాటా గ్రూప్,సగిలిటీ, లైరోస్ టెక్నాలజీస్,డిజిట్రైడ్ తదితర ప్రముఖ సంస్థలు నియామక ప్రక్రియను నిర్వహించాయి.

♦ ఈ జాబ్ మేళాలో ఐటీ, సర్వీస్, టెక్నికల్, సపోర్ట్, మాన్యుఫాక్చరింగ్, ఇతర రంగాలకు చెందిన సంస్థలు పాల్గొని అభ్యర్థుల అర్హతలను పరిశీలించాయి. రాత పరీక్షలు, గ్రూప్ డిస్కషన్లు, టెక్నికల్ ఇంటర్వ్యూలు, హెచ్ఆర్ రౌండ్ల ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. సుమారు 600 మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా APSSDC స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి అబ్దుల్ ఖయ్యూమ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ఇటువంటి మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు APSSDC నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా అనేక మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడం సంతోషకరమని తెలిపారు.

**నారాయణ ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ సెక్రటరీ వై .వినయ్ కుమార్ మాట్లాడుతూ** నెల్లూరు జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా మరిన్ని జాబ్ మేళాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించి యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.

**ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ** కళాశాలలో విద్యార్థులు,నిరుద్యోగ యువత కోసం అనేక స్కిల్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ ట్రైనింగ్ ,ప్లేస్‌మెంట్ శిక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను పరిశ్రమలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే కళాశాల ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ మెగా జాబ్ మేళా విజయవంతం కావడానికి సహకరించిన నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, కంపెనీ ప్రతినిధులు, అధ్యాపకులు నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారిసందీప్ మాట్లాడుతూ**, రేపు 15 మేన డివిస్ సంస్థ ఆధ్వర్యంలో ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించబడనుందన్నారు.బిటెక్,, బీఎస్సీ, ఎంఎస్సీ,బి ఫార్మసీ, ఎం ఫార్మసీ విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఎంపికైన వారికి రూ.3.40 లక్షల వరకు వార్షిక వేతన ప్యాకేజీ



అందించబడుతుందన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే 15 రోజుల్లో మరిన్ని ప్రముఖ సంస్థలు క్యాంపస్‌కు వచ్చి ఏడాదికి 10 లక్షలపైగా ప్యాకేజి ఇచే రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహించనున్నాయని తెలిపారు. విద్యార్థులకు అధిక సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

♦ ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం సభ్యులు, విద్యార్థులు,వివిధ సంస్థల ప్రతిని ధులు పాల్గొన్నారు.

## జంగాల కండ్రికలో పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## 30 అంకణాల స్ధలాన్ని విరాళంగా ఇచ్చిన మాజీ సర్పంచ్



**సంగం మే 14 ప్రభాతవార్త :** సంగం మండలం జంగాల కండ్రిక గ్రామంలో నూతన ప్రభుత్వ పంచాయితీ భవన నిర్మాణానికి గురువారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. గ్రామాభివృద్ధిని కాంకిస్తు మాజీ సర్పంచ్ గంగపట్నం సునీల్ తన ఉదారతను చాటుకున్నారు. తమ తల్లిదండ్రులు మాజీ జడ్‌పిటిసి పడమటిపాళెం సాగునీటి సంఘం అద్యక్షులు గంగపట్నం చంద్రశేఖరయ్య,లీలావతమ్మల పేరు మీద భవన నిర్మాణం కోసం 30 అంకణాల స్ధలాన్ని ఆయన విరాళంగా అందజేశారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సునీల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, పంచాయితీ రాజ్ శాఖ డిఇ సుధాకర్‌రెడ్డి, ఏఈ రామయ్య, పాల్గోని పనుల నాణ్యత మరియు గడువుపై సూచనలు చేశారు. జంగాల కండ్రిక గ్రామస్తుల చిరకాల కోరికైన పంచాయితీ భననిర్మాణానికి 28 లక్షల రూపాయాలు నిధులు మంజూరు చేసిన దేవదాయశాఖ మంత్రి ఆనం రామనానారయణరెడ్డికి మాజీ సర్పంచ్ సునీల్, స్దానిక టిడిపినాయకులు, గ్రామప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్ధలాన్ని విరాళంగా ఇచ్చిన గంగపట్నం సునీల్ కుటుంబసభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.

## సమస్యల పరిష్కారానికే గ్రామసభలు




**కోవూరు, మే14 ప్రభాతవార్త :** రైతులు, ప్రజలు వారి వారి గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న గ్రామ సభలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో గురువారం వన్ మంత్ వన్ విలేజ్‌లో భాగంగా గ్రామ సచివాయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక నెలలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో నాలుగు సార్లు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామసభకు రైతులు హాజరై తమ సమస్యలకు సంబంధించి లిఖితపూర్వకంగా అర్జీ ఇస్తే వాటిని పరిశీలించి సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రమేష్ గౌడ్, వీఆర్వో నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, రైతు నేతలు ఉన్నారు.